క్లుప్తంగా

పౌష్టికాహారం తీసుకోవాలి

నింద్ర: మండల కేంద్రమైన నింద్ర అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పౌష్టికాహారంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శ్యామల మాట్లాడుతూ తల్లీబిడ్డకు పౌష్టికాహారం చాలా ముఖ్యమని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం తమ పిల్లలకు అందించాలన్నారు. చిన్నతనం నుండి రక్తహీనత లేకుండా చూడాలని హెల్త్ సూపర్‌వైజర్ శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు అందించే ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు


వేంకటేశ్వరస్వామి ఆలయ అవరణలో భక్తుల రద్దీ

పాలసముద్రం: మండలంలోని శ్రీకావేరిరాజుపురం సమీపంలో కొండపై వెలసిన వేంకటేశ్వరస్వామివారికి పెరటాసి నెల నాలుగో శనివారం సందర్భంగా ఎస్‌కేఆర్ పురం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం మంగళవాయిద్యాలతో భక్తులు పూజా సామగ్రితో ఊరేగింపుగా కొండపైకి వెళ్లారు. సాయంత్రం స్వామివారికి తళిగ వేసి, కొబ్బరికాయలు కొట్టి, మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు నిర్వాహకులు లడ్డూ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

వరిసాగుపై రైతులకు అవగాహన

నింద్ర: తడి–పొడి సాగు పద్ధతిని అనుసరించి ఆధునిక వరి సాగు విధానంపై అవగాహన అవసరమని వ్యవసాయాధికారి తులసీరాం అన్నారు. శనివారం మండలంలోని అగరం రైతు సేవా కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి సాగులో ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించడంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నారు. తడి మట్టి, ఎండుమట్టితో వరి పంట సాగు చేయడంతో తేడాలను రైతులకు వివరించారు. వరి పంటకు తెగుళ్లు తక్కువగా వచ్చే పద్ధతులను అనుసరించాలని కోరారు. అనంతరం రైతులకు పంట పొలాల్లోకి వెళ్లి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం


మాట్లాడుతున్న లోకనాథం

కార్వేటినగరం: రాస్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పళ్లిపట్టు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం, స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లోకనాథం, పుత్తూరు మాత్ర ఫార్మసీ ఆధ్వర్యంలో నవీన్‌నాగరాజు వృద్ధులకు బీపీ ఆపరేటర్, టెంపరేచర్, షుగర్ టెస్ట్ కిట్లను అందించారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి పార్థీశెట్టి, జిల్లా చైర్‌పర్సన్ లలితకుమార్, అభ్యర్థులు విజయకుమార్, ఈశ్వర్‌ప్రసాద్, గురుమూర్తి, అయ్యప్ప, హేమాద్రి, యువరాజు, రాస్ కో–ఆర్డినేటర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయం..
తాగునీటి ట్యాంకులు

- కొన్ని ప్రాంతాల్లో మరమ్మతులకు గురైనా వాడకం
- కొన్ని కొత్తగా నిర్మించినా వినియోగంలోకి రాని వైనం
- విడతల వారీగా నీటి పరీక్ష
- నీటి సరఫరాపై కొరవడిన పర్యవేక్షణ


ట్యాంకు వద్ద తొలగించని పిచ్చిమొక్కలు


కాళికాపురం వద్ద వినియోగంలోకి రాని వాటర్ ట్యాంకు


నగరి పీసీఎన్ జడ్పీహెచ్‌ఎస్ మైదానంలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకు

నగరి: ట్యాంకుల ఏర్పాటు, పైపులైన్ కనెక్షన్ అంటూ ట్యాంకుల నిర్మాణంలో ప్రభుత్వాలు లక్షల రూపాయలు వెచ్చిస్తోంది. ఇలా నిర్మించిన వాటర్ ట్యాంకులు వినియోగంలోకి రావడానికే ఆలసత్వం చోటుచేసుకుంటోంది. గతంలో వినియోగంలో ఉన్న ట్యాంకులు ప్రస్తుతం వినియోగానికి నోచుకోక అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా 183 ట్యాంకులు ఉండగా వాటిలో 20 ట్యాంకులు మరమ్మతులకు గురైంది. 17 ట్యాంకులు వినియోగంలో లేవు. పలు ప్రాంతాల్లో ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్, వాటర్ టెస్టింగ్‌లు సక్రమంగా జరగడం లేదు. వర్షాకాలం కావడంతో నీటి పరిరక్షణలో తగు చర్యలు తీసుకోకుంటే ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని సామాజికవేత్తలు హెచ్చరిస్తున్నారు. నగరిలో తాగునీటి సరఫరాకు 18 ట్యాంకులు ఉండగా వాటిలో 11 మరమ్మతులకు గురయ్యాయి. 7 ట్యాంకులు మాత్రమే వినియోగిస్తున్నారు. వినియోగించే ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రపరచి క్లోరినేషన్ చేస్తున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సత్ఫలితాలను అందిస్తుండడంతో ట్యాంకులు వినియోగంలో లేని ప్రాంతాలకు డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. తరచూ మోటార్లు రిపేరు అవుతుండడం, జాతీయ రహదారి పనుల్లో భాగంగా పైపులు పగలడం కారణాలతో కొన్ని ప్రాంతాలకు నీటి సరఫరాలో సమస్యలున్నాయి. డైయింగ్ రసాయనాలు ఇక్కడ భూమిలో ఇంకడంతో బోర్లలో వచ్చేనీరు తాగడానికి వీలుపడదు. దీంతో అందరూ ట్యాంకుల నుంచి సరఫరా అయ్యే నీటిపైనే ఆధారపడుతారు. నగరి మున్సిపాలిటీలో రెండు నెలల క్రితం వాటర్ టెస్టింగ్ చేశారు. ఇక్కడ నీటిపై ప్రజలకు పలు సందిగ్ధాలు ఉన్న నేపథ్యంలో అధికారులు వాటర్ టెస్టింగ్ రిపోర్టును గోప్యంగానే ఉంచుతున్నారు. బోర్లలో వచ్చే నీటిలో పలు రసాయనాలు కలసి వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.


నింద్ర దళితవాడలో వాటర్ ట్యాంకు

నింద్రలో..

నింద్ర మండలంలో 40 వాటర్ ట్యాంకులు ఉండగా వాటిలో 15 మరమ్మతులకు గురయ్యాయి. వాటిని శుభ్రపరచడం లేదు. ట్యాంకులున్న ప్రాంతాలకు డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. నింద్ర ధర్మరాజ గుడి వద్ద ఉన్న ట్యాంకు నిర్మాణం పూర్తయి నాలుగేళ్లు అవుతున్నా ఇంకా పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వలేదు.

పుత్తూరులో..

పుత్తూరు మండలంలో 32 వాటర్ ట్యాంకులు ఉండగా వాటిలో 32 ట్యాంకులు వినియోగంలో ఉన్నాయి. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించినా అది వినియోగంలో లేదు. వర్షపు నీరు మాత్రమే ఈ ట్యాంకులో చేరుతోంది. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు అందుబాటులో ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. 15 నుంచి నెల రోజుల వ్యవధిలో ట్యాంకులు శుభ్రపరుస్తున్నారు. వాటర్ టెస్టింగ్‌లు నిత్యకృత్యంగా జరగడం లేదు.

విజయపురంలో..

నింద్ర మండలంలో 32 వాటర్ ట్యాంకులు ఉండగా వాటిలో 11 మరమ్మతులకు గురైంది వాటిని శుభ్రపరచడం లేదు. ట్యాంకులున్న ప్రాంతాలకు డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. వినియోగంలో ఉన్న ట్యాంకులు నెలకు ఒకసారి క్లోరినేషన్ చేస్తున్నారు. నగరి పట్టణంలోని వాటర్ టెస్టింగ్ సెంటర్‌లో నగరి, నింద్ర, విజయపురం మండలాలకు సంబంధించి వాటర్ టెస్టింగ్ చేస్తున్నారు. రొటేషన్ పద్ధతిలో టెస్టింగ్ చేస్తూ వస్తున్నారు. కాళికాపురం వద్ద ట్యాంకు నిర్మించినా వినియోగంలోకి రాలేదు. వాటర్ ట్యాంకుల వద్ద జంగిల్ క్లియరెన్స్ చేయడం లేదు.

వడమాలపేటలో..

వడమాలపేట మండలంలో 61 వాటర్ ట్యాంకులు ఉండగా వాటిలో 7 మరమ్మతులకు లోనైంది. అయినా ఎక్కువ గ్రామాలు ఉండడంతో తప్పనిసరి పరిస్థితిలో వాటినే వాడుకుంటున్నారు. వినియోగంలో ఉన్న ట్యాంకులు నెలకు ఒకసారి క్లోరినేషన్ చేస్తున్నారు. ఒక్కోసారి కొన్ని కొన్ని ట్యాంకుల చొప్పున నీటి టెస్టింగ్‌లు చేస్తున్నారు.

నీటి పరీక్ష రిపోర్టులు బహిర్గతం చేయాలి



నగరి పట్టణంలో భూగర్భ జలాలు వాడడంతో పలు అనర్థాలు జరుగుతున్నాయి. అధికారులు పలు ప్రాంతాల్లో నీటి నమూనాలు సేకరించి, పరీక్షలు చేశారు. పరీక్షల్లో వెలుగుచూసిన అంశాలను వారు బహిర్గతం చేయడం లేదు. అలా చేయకుంటే నీటిని వినియోగించి నష్టపోయేది ప్రజలే. ఈ విషయాన్ని అర్థం చేసుకొని అధికారులు నీటి పరీక్ష రిపోర్టును విడుదల చేయాలి.

–గజేంద్ర, రసాయన రంగునీటి వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు, కరకంతాపురం

అయ్యప్ప ఆలయంలో భజనలు


అయ్యప్ప భజనలు చేస్తున్న భక్తులు

నగరి: పట్టణ పరిధి బైపాస్ సర్కిల్‌లోని శ్రీధర్మశాస్త అయ్యప్ప ఆలయంలో శనివారం ప్రత్యేక అయ్యప్ప భజనలు నిర్వహించారు. శబరి యాత్రకు మాలధారణ చేసిన భక్తుల ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. ఈ సందర్భంగా గణపతి, సుబ్రమణ్య, అయ్యప్ప స్వాములను, పద్దెనిమిది మెట్లను పుష్పాలతో అలంకరించారు. అయ్యప్ప భజనలతో ఆలయ పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజలనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పుత్తూరు ఆసుపత్రికి గైనకాలజిస్టు


గైనకాలజిస్టు డాక్టర్ జరీనా

సాక్షి ఎఫెక్ట్..

పుత్తూరు: పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి నగరి నుంచి గైనకాలజిస్టు డాక్టర్ యు.హెచ్.జరీనాను డిప్యూటేషన్‌పై నియమించారు. గత నెల 25వ తేదీన సాక్షి దినపత్రికలో 'మహిళలకు అందని వైద్యం' అనే శీర్షికన సమగ్ర కథనం ప్రచురితమైంది. దీనిపై సానుకూలంగా స్పందించిన ఉన్నతాధికారులు డాక్టర్ జరీనాకు డిప్యూటేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె శనివారం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల్లో చేరారు. గైనకాలజిస్టు డాక్టర్ అందుబాటులోకి రావడంతో మహిళలు సాక్షికి కృతజ్ఞతలు చెబుతున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి


పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్న ఆరోగ్య సిబ్బంది

మెదురుకుప్పం: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సీహెచ్‌ఓ మధుసూదన్ అన్నారు. శనివారం మండలంలోని బొమ్మన్‌దొడ్ల గ్రామంలో అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల కారణంగా అంటువ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందన్నారు. ముఖ్యంగా నివాసాల పక్కన వృథా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే ప్రతి శుక్ర వారం డ్రైడేగా పాటించాలన్నారు. కాచివడ పోసిన నీటిని తాగాలన్నారు. ప్రధానంగా దోమలు వృద్ధి చెందడం ద్వారా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వస్తాయన్నారు. జ్వరం వస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మోహన్ మురళీనాథ్, ఏఎన్ఎం సుధ, ఆశ వర్కర్ సుమతి పాల్గొన్నారు.

నిరసనలకు అనుమతించండి


వినతిపత్రం ఇస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నగరి: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 14వ తేదీ నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి అనుమతి కోరుతూ శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు పోలీసు స్టేషన్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నెప్ప, కౌన్సిలర్ సంధ్యారాణి, సర్పంచ్ రవికుమార్, ఎంపీటీసీ జ్యోతి, నాయకులు అముద, మాభూమిష ఉన్నారు.

విద్యార్థినులకు కలాం అవార్డులు



కలాం బర్త్ యానివర్సరీ అవార్డుతో విద్యార్థినులు

పాలసముద్రం: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినుల కలాం అవార్డులు అందుకున్నారని ప్రిన్సిపల్ హేమలత తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా తిరుపతిలోని కలాం ట్రస్ట్ ఆధ్వర్యంలో మహతి ఆడిటోరియంలో నిర్వహించిన కళా నాట్యంలో విద్యార్థులు ప్రతిభ చాటారని వారికి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు ఎస్.సుబ్రహ్మణ్య శర్మ చేతుల మీదుగా కలాం బర్త్ యానివర్సరీ అవార్డు అందుకున్నారు. ప్రిన్సిపల్ హేమలతకు ఘన సన్మానం చేపట్టారు. కార్యక్రమంలో లెక్చరర్లు భారతి, బాలకృష్ణ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి సేవలో హైకోర్టు జడ్జి


వేణుగోపాలస్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

కార్వేటినగరం: రాష్ట్ర హైకోర్టు జడ్జి కృష్ణమోహన్ శనివారం రాత్రి కార్వేటినగరంలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ వేద పండితులు అయనకు దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థ ప్రసాదాలను అందించారు. వేద పండితులు ఆశీర్వచనం పలికారు. జడ్జిని టీటీడీ ఆలయాధికారి సురేష్‌కుమార్ పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. జడ్జి వెంట జిల్లా జడ్జి అరుణ్‌సాగరిక, జడ్జి శ్రీకాంత్(తిరుపతి), జడ్జిలు రాఘవేంద్ర, జానకి, రమ్యసాయి. న్యాయవాదులు గాలి సురేష్‌బాబు, దినకర్ ఉన్నారు.

అప్పలాయగుంటకు పోటెత్తిన భక్తులు


ప్రసన్నుడి ఆలయంలో భక్తుల రద్దీ


దీపారాధన చేస్తున్న మహిళలు

- తిరుచ్చిపై శ్రీవారి కటాక్షం

వడమాలపేట (పుత్తూరు): అప్పలాయగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి తిరుచ్చిపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. తమిళ పెరటాసి నెల నాలుగో శనివారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేకువ జామున సుప్రభాత సేవతో శ్రీవారిని మేల్కొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామిని పట్టు పీతాంబరాలు, విశేష స్వర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి, ఊయలపై కొలువుదీర్చారు. ఊంజల్ సేవ కన్నుల పండువగా సాగింది. అనంతరం తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు కొలువుదీరగా మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ మాడవీధుల్లో గ్రామోత్సవం వైభవంగా సాగింది. ఈ సందర్భంగా భక్తులు నారికేళ, కర్పూర నీరాజనాలు సమర్పించారు. భక్తులను కటాక్షించి ఆలయం చేరుకొన్న స్వామి, అమ్మవార్లకు మంగళ హారతులిచ్చి పవళింపు సేవ నిర్వహించారు. ఆలయం వెలుపల ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకొన్నారు. కార్యక్రమాలను ఆలయ సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షించారు.

జయరామరెడ్డికి నివాళి


నివాళులర్పిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

కార్వేటినగరం: మండలంలోని ఆళత్తూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు కె.జయరామరెడ్డి(63) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. దీనిపై సమాచారం అందుకున్న రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి ఆళత్తూరు గ్రామానికి చేరుకున్నారు. ఆయన జయరామరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి ఆయన ధైర్యం చెప్పారు. ఆయన వెంట పార్టీ మండల కన్వీనర్ శేఖర్‌రాజు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి చందురాజు, జేసీఎస్ కన్వీనర్ పురంధర్, నాయకులు చిరంజీవిరెడ్డి ఉన్నారు.

వైభవంగా పుష్పపల్లకి సేవ


స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఆర్కే రోజా

నగరి: సత్రవాడలో టీటీడీ ఆధీనంలో ఉన్న కరివరదరాజ స్వామి ఆలయంలో పెరటాశి 4వ శనివారం పురస్కరించుకొని పుష్పపల్లకి సేవ, గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. కరివరదరాజ స్వామి, ఉభయదేవేరులను నేత్రపర్వంగా అలంకరించి ఊరేగించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా పుష్పపల్లకి సేవకు, గ్రామోత్సవానికి హాజరై స్వామి, అమ్మవార్లను దర్శించుకొని వేదపండితుల ఆశీస్సులు పొందారు. ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఈవీ బాలకృష్ణన్, బీఆర్వీ అయ్యప్ప, కన్నాయిరం, అయ్యప్ప, జగన్ తదితరులు పాల్గొన్నారు. టీటీడీ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిషోర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నగరిలో జోరు వర్షం


నగరిపేట వద్ద రోడ్డుపై వర్షపునీరు

నగరి: పట్టణ పరిధిలో శనివారం ఉదయం జోరు వర్షం కురిసింది. సుమారు రెండు గంటలపాటు కురిసిన వర్షానికి పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. నింద్రలో అత్యధికంగా 71.6 మి.మీ వర్షపాతం నమోదు కాగా, నగరిలో 46.2 మి.మీ, విజయపురంలో 32.6 మి.మీ వర్షపాతం నమోదైంది. మధ్యాహ్నం నుంచి సూర్యుడు ప్రతాపం చూపినా సాయంత్రం మబ్బులు కమ్ముకున్నాయి.

ఘనంగా పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న గురవారెడ్డి


అన్నదానం చేస్తున్న నాయకులు

శ్రీరంగరాజపురం: మాజీ మంత్రి పెద్దిరెడ్డి జన్మదినవేడుకలు మండలంలోని 49 కొత్తపల్లిమిట్టలో వైఎస్సార్‌సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు గురవారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పెద్దయాన పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి గత జగనన్న ప్రభుత్వంలో నియోజవర్గం అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి కృషి చేసి గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని ఆదేశించారన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మణి, ఎంపీపీ సరిత జనార్దన్, ఎంపీటీసీ సభ్యుడు కోటిరెడ్డి బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్యామ్‌రాజ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాళప్ప, జిల్లా క్రీయ శీలక కార్యదర్శి కుప్పయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఏసయ్య, నియోజవర్గం పంచాయతీ విభాగం అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, వలంటీరీ విభాగం నియోజవర్గ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, నాయకులు ఏకాంబరం, రవి, అనిల్, సుధ, సాయి, చిన్నబ్బ, తేజ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

కార్వేటినగరం: మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా కార్వేటినగరంలోని రుక్మిణీ, సత్యబామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ అవరణలో ఎంపీపీ లత, వైఎస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. యువత భారీ కేక్ కట్ చేసి పేదలకు పంచిపెట్టారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనుంజయవర్మ, నాయకులు ఆకుల గోపి, లోకనాథ నాయుడు, పురుషోత్తంరాజు, సాయి, శేషాద్రి, శివప్రకాష్ మొదలి, హరి తదితరులు పాల్గొన్నారు.

జీడీనెల్లూరులో..

గంగాధరనెల్లూరు: మాజీ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు గంగాధరనెల్లూరు మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరిగింది. రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు కేఆర్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గుణశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, అంబోదరపల్లి బాబురెడ్డి, ఏకాంబరం, వేలు మొదలియార్, జిల్లా బూత్ కన్వీనర్ వెంకటేష్‌రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం కిషోర్ రెడ్డి, ఆర్టీఐ విభాగం ఢిల్లీకుమార్, రూపకుమార్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పాపిరెడ్డిపల్లి వెంకటేష్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేష్, జగదీష్ బాబు, సోషల్ మీడియా మదన్, గౌతమ్, విష్ణు, దినేష్ పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీస్సులు

వడమాలపేట(పుత్తూరు): అప్పలాయగుంటలోని టీటీడీ కళ్యాణమండపంలో శనివారం రాత్రి జరిగిన నగరి నియోజకవర్గ ఆర్టీఐ ప్రెసిడెంట్ మదన్‌మోహన్ రెడ్డి బావమరిది సాయికుమార్, రమ్య దంపతుల వివాహ రిసెప్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు ఉన్నారు.